ఘనంగా సావిత్రీబాయి పూలే వర్ధంతి

- విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించిన వివిధ సంఘాల నాయకులు

కాసిపేట : నివాళులర్పిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

కన్నెపల్లి : జజ్జరవెల్లిలో మాలి కులస్తులు..

కాసిపేట, మార్చి 10 : కాసిపేట మండలంలోని దేవాపూర్ నాయకపుగూడలో ఆదివాసీ నాయక్‌పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయక్‌పోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, మండల అధ్యక్షుడు బద్ది శ్రీనివాస్, చిప్పకుర్తి బాపు, రాజు పాలేకర్ తదితరులు పాల్గొన్నారు.

సోమగూడెంలో..

సోమగూడెం భరత్ కాలనీ శిశు మందిర్ క్రీడా మైదానంలో వాకర్స్, క్రీడాకారుల ఆధ్వర్యంలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంకె రవి, వేముల కృష్ణ, బోగె పోశం, బోగె రామకృష్ణ, జిల్లాల రాజేందర్, మహేందర్, సామల శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, జైన శ్రీనివాస్, చిలుముల శంకర్, భానేశ్, అలుగం సురేశ్, వెంకటి పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి, మార్చి 10: సంఘ సంస్కర్త, దేశంలో తొలి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే వర్ధంతిని బీసీ కుల సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం మందమర్రి పట్టణంలోని పద్మశాలీ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జాతీయ నాయకులు, బీసీ సంఘం నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ, చిలగాని సుదర్శన్, మడిపెల్లి వెంకటేశ్వర్ గౌడ్, గాదాసు శంకరయ్య, సామల సత్యనారాయణ, గాజుల ప్రతాప్, వెల్ది ప్రభాకర్, బండారి రాజేశం, ఉడుత చంద్రమౌళి, మండ భాస్కర్, బుర్ర రాజు, గిడిమెట్ శ్రీనివాస్, రాంటెంకి దుర్గారాజ్ తదితరులున్నారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, మార్చి 10: అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని 3వ వార్డులో సావిత్రీబాయి పూలే 127వ వర్ధంతిని నిర్వహించారు. సావిత్రీ బాయి చిత్ర పటానికి సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరి రాజు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించి, ఆమె సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సభ్యులు కండె మొగిళి, పెండెం అశోక్, నీరటి మొగిళి, ప్రియాంక, అర్చిత, శర్వాన్‌పాల్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

కన్నెపల్లి మండలంలో..

కన్నెపల్లి, మార్చి 10 : సావిత్రీబాయిపూలే వర్ధంతిని కన్నెపల్లి మండల కేంద్రంతో పాటు జజ్జరవెల్లి, భీమిని మండలంలోని ఖర్జీభీంపూర్‌లో మాలి కులస్తులు నిర్వహించారు. సావిత్రీ బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆమె సేవలను కొనియాడారు.

లక్షెట్టిపేట : సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

మందమర్రి : సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేస్తున్న బీసీ కుల సంఘాల నాయకులు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరొకరి పరిస్థితి విషమం

బెల్లంపల్లిరూరల్, మార్చి 10: బెల్లంపల్లి మండలంలోని కన్నాల రహదారి 68వ డిప్ వద్ద ఆదివారం రాత్రి బైక్, లారీ ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి 68వ డిప్ పెట్రోల్‌బంక్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న లారీని తాండూర్ వైపు నుంచి బెల్లంపల్లి వైపు పల్సర్ బైక్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు అతి వేగంగా వచ్చి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం పైకాజీగూడకు చెందిన మహేష్ (25), తాండూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన బాలక్రిష్ణ (27)తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు డయల్ 100కు ఫిర్యాదు చేయడంతో పోలీసులు వచ్చి వారిని చికిత్స కోసం బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించే క్రమంలో మహేష్ మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతదేహాన్ని బెల్లంపల్లి రూరల్ సీఐ అష్జలొద్దిన్ పరిశీలించారు. బాలక్రిష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు మెరుగైన చికిత్స కోసం మంచిర్యాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాళ్ల గురిజాల ఎస్ఐ జి.నరేష్ తెలిపారు.

కుష్టు నివారణే బెస్ట్..

- నేటి నుంచి ఈ నెల 24 వరకు జిల్లాలో వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే
- ప్రస్తుతం జిల్లాలో 641 కేసుల నమోదు

మంచిర్యాల ఏసీసీ, మార్చి 10: కుష్టు వ్యాధి చాపకింది నీరులా వ్యాపిస్తున్నది. ప్రభుత్వం వ్యాధి నివారణ కోసం చర్యలు తీసుకుంటున్నప్పటికీ వ్యాధి వ్యాప్తి ఏమాత్రం ఆగడం లేదు. ఏటా పదుల సంఖ్యలో కొత్త కేసులు నమోదవుతూనే ఉన్నాయి. జిల్లా వైద్యాధికారులు ప్రతి యేటా ప్రజలకు అవగాహన కల్పిస్తునే ఉన్నారు. అయినా కేసుల సంఖ్య పెరుగుతున్నది. 2018 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 641 కేసులు వైద్యాధికారులు గుర్తించారు. ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు జాతీయ లెప్రసీ దినోత్సవం సందర్భంగా నేటి నుంచి ఈ నెల 24 వరకు జిల్లా వ్యాప్తంగా కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే నిర్వహించనున్నారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు , సూపర్‌వైజర్లు ఇతర సిబ్బంది కలిసి వెయ్యి మందికి పైగా సిబ్బందితో సర్వే చేపట్టనున్నారు.

వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న ఆశ కార్యకర్త (ఫైల్)

వ్యాధి లక్షణాలు...

మైక్రో బ్యాక్టీరియ లెప్రి అనే సూక్ష్మక్రిమి ద్వారా కుష్టు వ్యాధి సంక్రమిస్తుంది. లక్షణాలు పూర్తిగా తెలుసుకునేసరికి 3 ఏండ్ల నుంచి 5 ఏండ్ల వరకు సమయం పడుతుంది. శరీరంపై తెల్లని, రాగి, గోధుమ రంగులో స్పర్శలేని మచ్చలుంటే వ్యాధి లక్షణంగా గుర్తించవచ్చు. ఐదు కంటే తక్కువ మచ్చలు ఉంటే పాసీ బెసలరి లెప్రసీ అని, ఐదు కంటే ఎక్కువ మచ్చలు ఉంటే దాన్ని మల్టీ బెసలరి లెప్రసీ అని వైద్యులు చెబుతున్నారు. ఈ వ్యాధి బారిన పడిన వారి చర్మం తెల్లని రాగి రంగులో మచ్చలు ఏర్పడుతాయి. అరచేతిలో, అరికాళ్లలో కండరాల బలహీనత, మొద్దుబారిపోవడం, అంగవైకల్యం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

జిల్లాలో నమోదైన కేసులు..

సంవత్సరం	కేసులు
2018	107
2019	78
2020	154
2021	83
2022	74
2023	113
2024	32
మొత్తం	641

చికిత్స విధానం...

ఈ వ్యాధి బారిన పడిన వారి శరీరంపై తెల్లని రాగి రంగులో ఐదు కన్న తక్కువ మచ్చలుంటే వారు ఆరు నెలల పాటు (మల్టీ డ్రగ్ థెరఫీ) బహుళ ఔషధ చికిత్స విధానం తీసుకోవాలి. ఐదు కంటే ఎక్కువ స్పర్శలేని మచ్చలు ంటే సంవత్సరకాలం పాటు చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. దీన్ని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే అంగవైకల్యం, తదితర రుగ్మతల బారిన నుంచి కాపాడవచ్చని వైద్యాధికారులు తెలుపుతున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

వీరికి స్పర్శ శాతం తక్కువగా ఉంటుంది. కాబట్టి వేడి వస్తువులకు దూరంగా ఉంటూ వాటిపై జాగ్రత్తలు వహించాలి. స్పర్శ కోల్పోయిన కాళ్లు, చేతుల భాగాలపై జాగ్రత్తలు పాటించాలి. స్పర్శ లేని కాళ్లకు మైక్రో సెల్యూలర్ రబ్బర్ చెప్పులను ధరించాలి. ఈ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వమే ఉచితంగా చెప్పులను అందజేస్తున్నది. మచ్చలు ఉన్న ప్రాంతంలో ప్రతి రోజూ వేడి నీటితో శుభ్రం చేసుకోవాలి. చికిత్స తీసుకునే సమయంలో మూత్ర విసర్జనలో మార్పులు కనిపించిన ఎలాంటి అనర్థాలు ఉండవని వైద్యులు సూచిస్తున్నారు.

వ్యాధిని మొదట్లోనే గుర్తించాలి..

శరీరంపై తెల్లని, రాగి, గోధుమ రంగులో స్పర్శలేని మచ్చలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. మొదట్లోనే గుర్తించి చికిత్స తీసుకుంటే వ్యాధిని నయం చేయవచ్చు. ఈ వ్యాధి సోకిన వారికి జిల్లాలోని అన్ని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఉచితంగా మందులు అందజేస్తున్నాం. జాతీయ కుష్ఠు దినోత్సవం సందర్భంగా నేటి నుంచి ఈ నెల 23 వరకు పట్టణాల్లో, గ్రామాల్లో వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నాం.

- జీ.సుబ్బారాయుడు, డీఎంహెచ్‌వో

సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ మందమర్రి పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్

హాజరైన నాయకులు, వార్డుల ఇన్‌చార్జిలు

మందమర్రి, మార్చి 10: ఈ నెల 13న మందమర్రి పట్టణంలోని బీఆర్ఎస్ బీ 1 కార్యాలయం వద్ద నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయ వంతం చేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్ పిలుపునిచ్చారు. మందమర్రి పట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, వార్డుల ఇన్‌చార్జిల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా ఎంపికైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తొలిసారిగా చెన్నూర్ నియోజకవర్గం పరిధిలోని మందమర్రికి వస్తున్నారని తెలిపారు. ఆయనతో పాటు మాజీ విప్ బాల్క సుమన్ సన్నాహక సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. సింగరేణి కార్మికుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడం హర్షనీయమన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌కు మంచి రోజులు రానున్నాయని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి అన్ని వార్డుల నుంచి తరలిరావాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బీఆర్ఎస్, టీబీజీకేఎస్ సీనియర్ నాయకులు బడికెల సంపత్, ఓ.రాజశేఖర్, ఎండీ అబ్బాస్, కొంగల తిరుపతి రెడ్డి, ఈశ్వర్, మద్ది శంకర్, బర్ల సదానందం, కనకం రవీందర్, పల్లె నర్సింగ్, పూసాల ఓదెలు, తొగరి వెంకన్న తదితరులున్నారు.

సింగరేణి

ఎస్టీపీపీలో వైద్యశిబిరం

ఎస్టీపీపీలో వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్యులు

జైపూర్, మార్చి 10 : జైపూర్ సింగరేణి విద్యుత్ కేంద్రంలో ఆదివారం 18 ఏళ్ల లోపు పిల్లల కోసం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జీఎం బస్వీరెడ్డి ప్రారంభించారు. ఉద్యోగులు, అధికారుల కుటుంబాల్లోని సుమారు 60 మంది పిల్లలకు అవనిపిల్లల దవాఖాన మంచిర్యాలకు చెందిన డాక్టర్ రుద్రభట్ల రఘువంశీ, ముద్ర మల్టీ స్పెషాలిటీ దంత వైద్యుడు విజయ్‌కుమార్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవానీ బస్వీరెడ్డి, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ యోగేశ్ పర్మార్, ఎస్వోటూజీఎం వెంకటయ్య, పర్సనల్ మేనేజర్ రామ శాస్త్రి, డాక్టర్ కే రవీందర్, మెడికల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు శ్రీరాంపూర్‌లో మహిళలకు వైద్యశిబిరం

శ్రీరాంపూర్, మార్చి 10 : ఈ నెల 12న మంగళవారం శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియం సీఈఆర్ క్లబ్‌లో సింగరేణి వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో మహిళలకు వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డీవైజీఎం అరవిందరావు తెలిపారు. సింగరేణి కాలనీల్లోని మహిళలు, ఉద్యోగినులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మాల సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక


ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

సీసీసీ నస్పూర్, మార్చి 10: నస్పూర్ మాల సంక్షేమ సంఘం సమావేశాన్ని ఆదివారం సంఘం కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పసరగొండ రాజయ్య, అధ్యక్షుడిగా గోశిక మనోజ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా ఓలపు రవికుమార్, బత్తుల వెంకటస్వామి, సుర్మిళ్ల కిరణ్, ప్రధాన కార్యదర్శిగా దోనిపల్లి చరణ్, కార్యదర్శులుగా పానుగంటి ప్రశాంత్, మాసు మల్లేశ్, కిరణ్, ప్రచార కార్యదర్శులుగా మినుమల్ల నవీన్, పండుగ శ్రీనివాస్, కోశాధికారులుగా గర్నె భీమయ్య, సుర్మిళ్ల రత్నం, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పీక సతీశ్‌బాబు, బందెల సురేందర్, భోగి నరహరి, పీక శివకుమార్, కాటన్ దేవయ్య, సభ్యులుగా లక్ష్మీనారాయణ, శీలం తిరుపతి, జంజర్ల రమేశ్, కొంపెల్లి పోశం, నంది నారాయణ, దాసరి అశోక్, పీక శ్రావణ్, పురుషోత్తం, నక్క రాజశేఖర్, దేవదాని, రాజ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

నేడు నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా

మంచిర్యాల అర్బన్, మార్చి 10 : ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులకు సోమవారం ఉదయం పది గంటలకు మంచిర్యాల ఐటీఐలో నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం చందర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, అప్రెంటిస్‌షిప్ రిజిస్ట్రేషన్ కాపీ, పది, ఐటీఐ మెమోలతో పాటు ఎన్‌టీసీ సర్టిఫికెట్, కులం సర్టిఫికెట్, బ్యాంకు పాస్‌బుక్కు, 2 ఫొటోలతో హాజరు కావాలని కోరారు. వివిధ ట్రేడ్‌లలో మొత్తం 205 ఖాళీలున్నాయన్నారు. అప్రెంటిస్‌షిప్ మేళాలో హాజరయ్యే కంపెనీలు,

ఖాళీలు, స్టైఫండ్ చెల్లింపు వివరాలు..

సికిందర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీలో ఎలక్ట్రీషియన్ 30 ఖాళీలు, ఎలక్ట్రానిక్స్ మెకానిక్‌లో 30, ఫిట్టర్‌లో 20, కోపాలో 10 ఖాళీలుండగా రూ. 11 వేల స్టైఫండ్ తోపాటు ఉచిత రవాణా, క్యాంటీన్ వసతి కల్పించనున్నారు.

టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీలో ఫిట్టర్ 50, మెషినిస్ట్ 10, పేయింటర్ 10 ఖాళీలుండగా స్టైఫండ్ రూ. 9 వేలు ఇవ్వనున్నారు.

ఆదర్శ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కరీంనగర్‌లో మెకానిక్ డీజిల్ 10, మెకానిక్ మోటార్ వెహికిల్ 10, ఎలక్ట్రీషియన్ 5, ఫిట్టర్ 5, వెల్డర్ 5 ఖాళీలుండగా రూ. 9 వేలు అందించనున్నారు.

ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ మంచిర్యాలలో డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్ 5, ఎలక్ట్రీషియన్ 5 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, స్టైఫండ్ కింద రూ. 9 వేలు చెల్లించనున్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

వైష్ణవి

శిరీష

మంచిర్యాల అర్బన్, మార్చి 10 : జాతీయ స్థాయి సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి వైష్ణవి, శిరీష ఎంపికైనట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్ రావు, ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేశ్ ఆది వారం తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దాద్రానగర్ హవేలీ పట్టణంలో జరిగే 52వ జాతీయ స్థాయి సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ పోటీల్లో రాష్ట్రం తరపున జిల్లా కే వైష్ణవి, మహిళా గురుకుల డిగ్రీ కళాశాలకు చెందిన జీ శిరీష జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడంపై డీవైఎస్‌వో రజ్వీర్, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, పీడీ సదానందం, పద్మ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, కోచ్‌లు అరవింద్, రాజలింగు, రాజశేఖర్, కల్యాణ్, రమేశ్, రాజేందర్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

న్యాయనిర్ణేతగా జుమిడి కల్యాణ్ ఎంపిక

జుమిడి కల్యాణ్

జాతీయ స్థాయి సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ పోటీలకు రెఫరీగా తెలంగాణ నుంచి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ వాగ్దేవి అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో పీఈటీగా పని చేస్తున్న జుమిడి కల్యాణ్ ఎంపికైనట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్ రావు, ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేశ్ తెలిపారు. పాఠశాల హెచ్ఎం రజిత, ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

వేలాల జాతర ఆదాయం రూ. 53.83 లక్షలు

జైపూర్, మార్చి 10: వేలాల మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఆదాయం రూ. 53,83,855 ఆదాయం సమకూరినట్లు ఆలయం ఈవో రమేశ్ తెలిపారు. ఆదివారం వేలాల గ్రామంలోగల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ బన్సిలాల్, ఎస్ఐ ఉపేందర్‌రావు, ఎంపీడీవో సత్యనారాయణ సమక్షంలో హుండీలు లెక్కించారు. 592 గ్రాముల బంగారం, 2316 గ్రాముల వెండి వచ్చినట్లు తెలిపారు. మొత్తంగా గత సంవత్సరం కంటే రూ.5,45,419 ఆదాయం అదనంగా వచ్చినట్లు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

మంచిర్యాలను నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు
- మంచిర్యాల, నస్పూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మంచిర్యాలటౌన్ : అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు


సీసీసీ నస్పూర్ : నస్పూర్ మున్సిపాలిటీలో..

మంచిర్యాలటౌన్, మార్చి 10: రాష్ట్రంలోనే మంచిర్యాల నియోజకవర్గాన్ని నంబర్‌వన్ స్థానంలో నిలుపుతానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. ఆదివారం మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఐదోవార్డు సాయికుంటలో అమృత్ పథకం కింద రూ. 48.50 కోట్లతో నిర్మించనున్న నీటి ట్యాంకు, పైపులైన్ల విస్తరణ పనులు, రూ. 13.50 కోట్లతో బైపాస్‌రోడ్డులో అమరవీరుల స్తూపం నుంచి రంగంపేట వైపు రాళ్లవాగుపై నిర్మించే బ్రిడ్జి నిర్మాణ పనులకు, రూ. 4.90 కోట్లతో చేపట్టే సీసీరోడ్డు, డ్రైనేజీల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఐబీలోని ఆర్ అండ్‌బీ స్థలంలో 300 పడకల మాతా శిశు దవాఖాన, 300 పడకల జనరల్ దవాఖానను నిర్మించనున్నామని తెలిపారు. అన్నిరకాల వైద్యసేవలు ఇక్కడే అందుతాయన్నారు. మంచిర్యాలకు యూనివర్సిటీని తీసుకువస్తానని, ఇంజినీరింగ్ కాలేజీ కూడా ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే పీఏ స్సార్ పేర్కొన్నారు. రూ. 20 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను సాయికుంటలోనే నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఎస్టీ బాలికల హాస్టల్ వరకు సాయికుంట రోడ్డును నిర్మిస్తానని పేర్కొన్నారు. అమృత్ పథకం ద్వారా తాగునీటి ట్యాంకు నిర్మాణం, పైపులైన్ల విస్తరణ చేపడుతామని తెలిపారు. రాళ్లవాగుపై శాశ్వత పరిష్కారంగా రూ. 20 కోట్ల వ్యయంతో బ్రిడ్జి, రోడ్డును నిర్మిస్తామని చెప్పారు. ఆరు గ్యారెంటీల్లోని పథకాలను అమలు చేస్తామని తెలిపారు.

శిలాఫలకంలో లేని కౌన్సిలర్ పేరు..

ఐదోవార్డులో తాగునీటి సరఫరా కోసం రూ. 48.50 కోట్లతో నిర్మించనున్న ట్యాంకు నిర్మాణం, పైపులైన్ల విస్తరణ పనుల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకంలో స్థానిక కౌన్సిలర్ సుధామల్ల హరి కృష్ణ పేరు లేకపోవడం చర్చనీయాంశగా మారింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి కౌన్సిలర్ తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, వైస్‌చైర్మన్ సల్ల మహేశ్, కౌన్సిలర్లు సుదమల్ల హరికృష్ణ, వేములపల్లి సంజీవ్, భానేశ్, పోరెడ్డిరాజు, మాదంశెట్టి సత్యనారాయణ, మహేశ్వరి, నల్ల శంకర్, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్లన్లు మంగీలాల్ సోమానీ, వసుంధర, కాంగ్రెస్ నాయకులు పూదరి తిరుపతి, తూముల నరేశ్, చిట్ల సత్యనారాయణ, అశోక్‌తేజ, తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్ పట్టణ అభివృద్ధికి కృషి

సీసీసీ నస్పూర్, మార్చి 10: నస్పూర్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. అమృత 2.0 పథకం ద్వారా సీతారాంపల్లిలో నూతనంగా నిర్మించనున్న పంప్‌హౌస్, మున్సిపల్ పరిధిలో నిర్మించే 7 ఓహెచ్‌ఆర్ ట్యాంకులు, టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ.2 కోట్లతో సీసీసీ కార్నర్ నుంచి సింగరేణి కల్వర్టు వరకు మురుగుకాలువ నిర్మాణం, పటేల్‌కాలనీ నుంచి ఆర్‌అండ్‌బీ బ్రిడ్జి వరకు నిర్మించనున్న మురుగుకాలువ, డీఎంఎఫ్‌టీ నిధులు రూ.4.02 కోట్లతో మున్సిపల్ పరిధిలోని 25 వార్డుల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తానపి చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత, కౌన్సిలర్లు బండి పద్మ, మడిగ మల్లయ్య, చిడం మహేశ్, బండారి సంధ్యారాణి, శ్రీపతి సుమతి, బొద్దున సంధ్యారాణి, తెనుగు లావణ్య, కోడూరి లహరి, మర్రి రాజమౌళి, కమిషనర్ చిట్యాల సతీశ్, ఆర్‌వో సతీశ్, డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ మధు, పంచాయతీరాజ్ ఏఈ సుబ్బారావు, తదితరులున్నారు.

హామీలను నెరవేరుస్తాం..

లక్షెట్టిపేట, మార్చి 10: హామీలను నెరవేరుస్తానని, లక్షెట్టిపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. లక్షెట్టిపేట మున్సిపాలిటీలో ఆదివారం ఆయన రూ.22 కోట్లతో అమృత్ నీటి సరఫరా పైప్‌లైన్ పనులు, 15వ వార్డులో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, ఇటీవల అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ప్రభుత్వ ఉన